## నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ కమిషనర్

నూతన కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న మున్సిపల్ కమిషనర్ దేవేందర్

**రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 7, ప్రభాతవార్త :** మెదక్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలుచేపట్టిన రాహుల్‌రాజ్‌ను రామాయంపేట మున్సిపల్ కమీషనర్ దేవేందర్ మర్యాద పూర్వకంగాకలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మెదక్ కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసిన కమిషనర్ రామాయంపేట మున్సిపాలిటీకి సంబంధించిన విషయాలను ఆయనకు వివరించారు. అంతేకాకుండా 2023-24 సంబంధించిన బడ్జెట్‌ను, కౌన్సిల్‌లో జరిగిన ఆమోదాన్ని తెలియజేశారు. కమీషనర్ వెంట మున్సిపల్ పీఆర్ఓ కాలేరు ప్రసాద్ ఉన్నారు.

## పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి

**రాయపోల్, మార్చి 7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామారం గ్రామంలోని వరి పంట పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ సందర్శించి ప్రస్తుతం ఉన్న సమస్యలను గుర్తించి నివారణ చర్యలు గురించి రైతులకు వివరించారు. ఆనంతరం మండల పరిధిలోని పలు ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసారు.నకిలీ విత్తనాలు, మందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఓ నాగరాజు, ఏఈఓ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

రామారంలో వరి పంటను పరిశీలిస్తున్న దృశ్యం

మంత్రి కొండా సురేఖకు సమస్యలను వివరిస్తున్న ఒగ్గు పూజారులు

## మంత్రికి సమస్యలు విన్నవించిన ఒగ్గు పూజారులు

**కొమురవెల్లి, మార్చి 8, ప్రభాతవార్త:** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయ ఒగ్గు పూజారుల యాదవ సంఘం హైదారాబాద్ లోని సచివాలయంలో దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య భద్రత కల్పించాలని, వృత్తిపరమైన కార్యక్రమాలలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మంత్రికి విన్నవించారు. వెంటనే స్పందించిన మంత్రి కొండా సురేఖ దేవాలయం ఈవో బాలాజీతో ఫోన్‌లో మాట్లాడి ఒగ్గు పూజారులు సమస్యలను పరిష్కరించాలని అదేశించారు.

## మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

సిద్దిపేట నియోజకవర్గ ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు గురువారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మహా శివరాత్రి పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆ పరమేశ్వరుని అనుగ్రహంతో రాష్ట్ర సుభిక్షంగాఉండాలని..మహా శివరాత్రిరోజున స్వామివారి ఉపవాస దీక్షలో ప్రజలందరూ భక్తితో స్వామిని కొలిచి కోర్కెలు నెరవేరాలి అని ప్రజలందరూ సుఖ:సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

### జాతీయ కెలో ఇండియా తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో

## ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి పేరు తేవాలి

### సీపీ అనురాధ

పూజను అభినందిస్తున్న సీపీ అనురాధ

**సిద్దిపేట రూరల్, మార్చి 7, ప్రభాతవార్త:** ఇటీవల పాండిచ్చేరిలో జరిగిన కెలో ఇండియా సౌత్‌జోన్ ఫస్ట్ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో బ్రాంజ్ మెడల్ సాధించి ఈనెల 9 నుంచి 11వ వరకు ఒడిస్సా రాష్ట్రం లోని కటక్‌లో జరిగే జాతీయ కెలో ఇండియా ఫస్ట్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలకు సిద్దిపేట జిల్లాకు చెందిన తైక్వాండో అసోసియేషన్ క్రీడాకారుని కంతుల పూజను సీపీ డా॥అనురాధ గురువారం అభినందించారు. ఈ సందర్భంగా సీపీ డా॥అనురాధ మాట్లాడుతూ జాతీయ కెలో ఇండియా తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తేవాలన్నారు. బాలికలు తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ వంటి క్రీడలు నేర్చుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం, ఆత్మ రక్షణకు, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా తైక్వాండో ఉపాధ్యక్షులు డాక్టర్ రాంమోహన్, అసోసియేషన్ సభ్యులు రమేష్, జిల్లా తైక్వాండో కార్యదర్శి రాసకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మహిళ రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలి

### -యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి

మాట్లాడుతున్న చావా రవి

**సంగారెడ్డి టౌన్, మార్చి 7,ప్రభాతవార్త:** మహిళ రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి అన్నారు. గురువారం జిల్లా మహిళా సబ్ కమిటి ఆధ్వర్యం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకుని సంగారెడ్డి లోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో దేశాభివృద్ధిలో మహిళల పాత్ర అంశంపై మహిళ సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి ఎస్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలోని మహిళా ఉపాధ్యాయులు విరామం ఎరుగకుండా కృషి చేస్తూ ఉత్తమ ఫలితాల కొరకు కృషి చేస్తున్నారని కొనియాడారు. జిల్లా ట్రెజరీస్ డిప్యూటీ డైరెక్టర్ కవితకుమారి, టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వైజ్ఞాన మంజురిలు మాట్లాడుతూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యులు ఎం సువర్ణ, యం అమరేశ్వరి, ఎం శామయ్య, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే అశోక్, ప్రధాన కార్యదర్శి బి సాయిలు, కార్యదర్శులు బి అరుణశ్రీ, జీ విశాలి, వి అనురాధ, జిల్లా మహిళా విభాగం కన్వీనర్ లీల కుమారి, నాయకులు జ్యోతి, జోత్స్న, నాగమణి, విజేత, కౌసల్య, స్వప్న, సుచరిత, సౌభాగ్య, శాంతి బాయి, పార్వతి, నిరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన వంటేరు

**గజ్వేల్, మార్చి 7 ప్రభాతవార్త :** ప్రజలకు మహా శివరాత్రి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్వతి పరమేశ్వరుల ఆశీస్సులు ప్రతి ఒక్కరికి అందాలని కోరుకున్నారు. రాష్ట్ర ప్రజలపై పరమేశ్వరుని కరుణ కటాక్షాలు ఎప్పుడూ ఉండాలని, మహాశివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, తెలంగాణ రాష్ట్రం పచ్చని పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

# మహిళలపై వివక్ష చూపే వారిని ఎదుర్కోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

మహిళాలపై జరుగుతున్న దాడులను ఖచ్చితంగా ఎదుర్కొవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ సర్వెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన్‌లో గురువారం టిఎన్జీవ్సో శాఖ అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలపై వివక్షను చూపుతున్న వారిని సమాజంలో ఎదుర్కొవాలన్నారు. ఇంటి, పిల్లల బాధ్యతలతో పాటు ఆఫీస్ బాధ్యతలను చక్కగా నిర్వర్తించి సమాజానికి ఒక మంచి గుర్తింపు తీసుకొచ్చిన మహిళలు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. జిల్లాలోని మహిళ ఉద్యోగులు ఇప్పటికే కష్టపడుతున్నారని మరింత కష్టపడి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా అటల, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో టిఎన్జీవ్సో జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు మహిళా ప్రతినిధులు వినయసుకుమారి, గ్యాదరి పరమేశ్వర్, కొమాండ్ల విక్రమ్‌రెడ్డి, జబిన సుల్తానా,అరుణ, అనురాధ, జమునరాణి, శ్వేత, సుజాత, పుష్పలత, సురేందర్‌రెడ్డి, అశ్వక్ అహ్మద్,సత్యనారాయణ, శశిధర్,పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

**మహిళాలకు అన్ని రంగాల్లో అవకాశం కల్పించాలి**

మహిళలకు అన్ని రంగాల్లో అవకాశం కల్పించడంతోపాటు మహిళల శ్రమను గుర్తించాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాల్ శాలత అన్నారు. సిద్దిపేటలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్న పట్టించుకోవడం లేదన్నారు. దేశంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. కార్యక్రమంలో ఐద్వా ప్రతినిధులు జాలిగపు శిరీష, సింగిరెడ్డి నవీన్, సీఐటియు, ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు చొప్పరి రవికుమార్,దాసరి ప్రశాంత్, కొండం సంజు కుమార్, స్నేహ, దండు లక్ష్మీ,అనిత పాల్గొన్నారు.

## భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా కర్ణకంటి నరేష్

నియామకపత్రం అందుకుంటున్న నరేష్

**హుస్నాబాద్, మార్చి 7,ప్రభాతవార్త :** భారతీయ జనతా యువమోర్చ సిద్దిపేట జిల్లా ప్రధానకార్యదర్శిగా అక్కన్నపేట మండలంలోని గౌరవెల్లి గ్రామానికి చెందిన కర్ణకంటి నరేష్ రెండవ సారి ఎన్నికైనట్లు బిజెవైఎం జిల్లా అధ్యక్షులు నీలం దినేష్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సిద్దిపేటలో నిర్వహించిన సమావేశంలో నరేష్‌కు దినేష్ నియామక పత్రాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండవ సారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన జిల్లా నాయకత్వానికి, సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా నిర్వహించడంతో పాటు సంఘం మరింత బలోపేతం చేస్తానన్నారు.

## పార్థివేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**గజ్వేల్, మార్చి 7 (ప్రభాతవార్త):**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్‌లో స్వయంభువుగా వెలసిన శ్రీ పార్థివేశ్వరస్వామి దేవాలయంలో దశమ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవచనము, ధీక్షాధారణ, అఖండ దీపస్థాపన, స్థాపిత దేవతా ఆవాహనములు, కలషస్థాపన, అగ్నిప్రతిష్ట, హవనములు, బలి, పూర్ణాహుతి, అభిషేకం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. అలాగే మహాశివరాత్రి పర్వదినం శుక్రవారం ఆలయంలో ఉదయం 9 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనము, సామూహిక అభిషేకము, మధ్యాహ్నం 2 గంటలకు శ్రీ లలిత సహస్రనామ పారాయణం, 3 గంటలకు శ్రీ ఉమాపార్థివేశ్వరస్వామి వారి కళ్యాణము, రాత్రి 9 గంటలకు జాగరణలు, భజనలు, వివిధ కార్యక్రమాలు, రాత్రి 12 గంటలకు మఠం నవీన్‌కుమార్ మహేశ్వరులచే సుంకుపూజ, భద్రకాళి పూజ, శనివారం తెల్లవారుజాము 4.30 గంటలకు అగ్నిగుండములు దాటుట, వీరభద్రుని జైత్రయాత్ర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది. మహాశివరాత్రి వేడుకల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు.

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

### మాజీ మంత్రి హరిష్‌రావు

**నారాయణఖేడ్, మార్చి 7 ప్రభాతవార్త:**

కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. గురువారం నారాయణఖేడ్ పట్టణంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల, ప్రజాప్రతినిధుల విస్తృతస్థాయి సమావేశం హెచ్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి మాజీమంత్రి హరీష్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు. మాజీ సిఎం కేసీఆర్‌తో మాట్లాడి నియోజకవర్గానికి వేలకోట్ల నిధులుతెచ్చి అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. అలాగూ రైతులకు రైతుబంధు కింద రూ.220 కోట్లు వారి ఖాతాల్లో జమచేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అన్నారు. గిరిజనులకు తండాలను నూతనంగా గ్రామ పంచాయతీలుగా ఏర్పాటుచేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని చెప్పారు. విద్యార్థులు చదువుకునేందుకు బీసీ, ఎస్టీ, మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామని తెలిపారు. రైతులు ధాన్యాన్ని అమ్ముకునేందుకు మార్కెట్ యార్డును ఏర్పాటు చేశామని, ప్రతి మండలానికి మినీ మార్కెట్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని కార్యకర్తలకు సూచించారు.

విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరిష్‌రావు

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చింత ప్రభాకర్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజూశ్రీరెడ్డి, అందోలు మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# అనుమతి లేకుండా మిషన్ భగీరథ నీటి చౌర్యం

◆ వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ చెట్ల నరికివేత ◆ పట్టించుకోని అధికారులు ◆చర్యలు తీసుకోవాలని ప్రజలు

**కొండపాక, మార్చి 7, ప్రభాతవార్త**

వాల్టా చట్టానికి తూట్లు పొడిచిన, నీటి చౌర్యానికి పాల్పడినా అధికారులు పట్టించోవడంలేదు. అధికార, ఆర్థిక, అంగ బలం ఉంటే ఏదైనా సాధ్యమే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు కొందరు ప్రైవేటు వెంచర్ యజమానులు. కొండపాక మండల శివారులోని కొమురవెల్లి కమాన్‌వద్ద కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు సాయినగర్ పేరుతో ఒక వెంచర్‌ను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ నిబంధనలకు తిలోదకాలిచ్చి యథేచ్ఛగా గ్రామాలకు సరఫరాచేస్తున్న మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్‌కు వెంచర్ యజమానులు ఒక పెద్ద పైపును తగిలించి వెంచర్‌లోకి తీసుకెళ్లి నీటి చౌర్యానికి పాల్పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఫారెస్ట్ అధికారుల అనుమతి లేకుండా హరితహారంలో నాటిన చెట్లను అక్రమంగా నరికి వేసి వెంచర్‌లోకి దారులను ఏర్పాటు చేసుకున్నారు. వెంచర్ ఏర్పాటులోనూ గ్రామస్థులు పలు అనుమానలు వ్యక్తం చేస్తున్నారు. మిసన్ భగీరథ నీటి చౌర్యంపై, వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కిన విషయంపై పంచాయతీ కార్యదర్శిని, మిషన్ భగీరథ ఎఈని వివరణ కోరగా తమకు నీటి చౌర్యం, చెట్ల నరికివేత విషయం తెలియదని వారు తెలిపారు. ఇప్పటకైనా అధికారులు స్పందించి వాల్టా చట్టాన్ని ఉల్లంగించినందుకు, నీటి చౌర్యానికి పాల్పడినందుకు వెంచర్ యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వెంచర్ యజమానులకు సిద్దిపేట పట్టణానికి చెందిన ఒక టిఆర్ఎస్ ప్రముఖ నాయకుడి అండదండలు ఉండడంతోనే ఇదంతా జరుగుతుందని, అందుకే అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు చెప్పుకుంటున్నారు. రాజకీయ, ఆర్థిక పలుకుబడి ఉంటే ఏదైన చేయవచ్చునా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

మిషన్ భగీరథ పైపు లైనుకు తగిలించిన పైపు

చెట్లను నరికి వేసి ఏర్పాటు చేసిన సాయినగర్ వెంచర్

ఫిర్యాదులపై విచారస్తున్న అధికారులు

## ఫిర్యాదులపై విచారణ చేపట్టిన అధికారులు

**సిద్దిపేట అర్బన్, మార్చి 7, ప్రభాతవార్త :** సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలోని కొన్ని నిర్మాణాలకు అనుమతిలు లేవని ఆరోపిస్తూ అదే గ్రామానికి చెందిన పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్ సిద్దిపేటకు చెందిన కొండలవాడి సతీష్ ఫిర్యాదు మేరకు డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున్‌రెడ్డి, ఇంచార్జి ఎంపిడిఓ శ్రీనివాస్‌రావు గురువారం గ్రామానికి విచారణకు వచ్చారు. విచారణ జరిగిప సంబంధిత వ్యక్తులు అధికారులను పిలిచివారితో వాంగ్మూలం తీసుకొని సంబంధిత డాక్యుమెంట్స్ వాంగ్మూలంపై సుడా కార్యాలయంలో విచారణ జరిగిప డిపిఓకు పంపించి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టిర తదుపరి విషయాలను వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా బిల్డింగ్‌కు సంబంధించి అన్ని అనుమతులు ఉన్నాయని మాజీ పిఎసిఎస్ చైర్మన్ వంగ ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. విచారణ జరిపి అనుమతి కాఫీ అందివ్వాలని పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్ అధికారులకు సూచించారు.

## ఏడుపాయల జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి : ఇవో

**కొల్చారం,మార్చి 7,ప్రభాతవార్త:** ఏడుపాయల జాతరకు సంబంధించి పోతంశెట్టిపల్లి టీజంక్షన్‌వైపు ఏర్పాట్లు అన్ని పూర్తి చేసినట్లు ఏడుపాయల ఈవో మోహన్‌రెడ్డి, పాలకమండలి చైర్మన్ బాలాగౌడ్ తెలిపారు. ఈ నెల 8వ తేది శుక్రవారం నాడు మహాశివరాత్రి పురస్కరించుకొని జాతర ప్రారభమవుతుంది. 9వ తేది శనివారం బండ్ల ఊరెగింపు, 10వ తేది ఆదివారం రథోత్సవం ఉంటుందని తెలిపారు. టీ జంక్షన్ వైపు నుండి ఏడుపాయలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బాలాగౌడ్ తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పోలిస్ బందోబస్తు, వైద్యా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాలు, దారి పోడవునా ఇరువైపులా విద్యుత్ దీపాలు, ఆర్టీసీ అధికారులు బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## రైస్ మిల్ వేలం : తహసీల్దార్ గఫార్‌మియా

**కొల్చారం,మార్చి 7,ప్రభాతవార్త:** ఈ నెల 14న పైడి శ్రీధర్‌గుప్తా నుండి జప్తు చేసిన సీతారామాంజనేయ రైస్‌మిల్‌ను వేలం వేస్తున్నట్లు తహసీల్దార్ గఫ్పార్‌మీయా తెలిపారు. గురువారం ఆయన ఛాంబర్‌లో వివరాలు వెల్లడించారు. ఈనెల 14న కొల్చారంలోని రైతువేదికలో వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిఉన్న వారు ఈ నెల 13లోపు 5 గంటల వరకు 20లక్షల రుపాయల డిడిని తహసీల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని తెలిపారు. 20లక్షల రుపాయల డీడీ ని కట్టిన వారు వేలం పాటలో పాల్గోనటానికి అర్హులని తహసీల్దార్ గఫ్పార్ మియా తెలిపారు.

## పోలీసుపై దాడి చేసిన వ్యక్తి రిమాండ్

**రామచంద్రాపురం, మార్చి 7, ప్రభాతవార్త:** విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారిపై మద్యంమత్తులో వ్యక్తి దాడి చేసి గాయపర్చిన వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్లు రామచంద్రాపురం పోలీసులు పేర్కొన్నారు. ఈ నెల 4న శంకర్ రాథోడ్ (హెచ్‌సి 1662) ఉన్నతాధికారి ఆదేశాల మేరకు పెట్రోలింగ్ డ్యూటీలో ఉండగా రాత్రి 10.54 గంటల ప్రాంతంలో ఎస్ఎఫ్ కాలనీకి చెందిన సత్తయ్య 100కు డయాల్ చేసి తన కొడుకు తనను కొడుతున్నాడని, పోలీసులు కాపాడాలని పేర్కొనడంతో పెట్రోలింగ్ డ్యూటీలో ఉన్న శంకర్‌రాథోడ్ ఫిర్యాదు దారిని ఇంటికి చేరుకుని పరిస్థితిపై ఆరా తీస్తుండగా సత్తయ్య కుమారుడు పి కిరణ్ కుమార్ (33) పోలీసు అధికారి శంకర్ రాథోడ్‌పై ప్లాస్టిక్ కుర్చీతో దాడి చేయగా తలపగిలిపోయింది (తలకు 7 కుట్లు పడ్డాయి). గాయాలకు గురైన పోలీసు అధికారిని చికిత్స నిమిత్తం పనేసియా ఆసుపత్రికి తరలించారు. పోలీసు అధికారి శంకర్ రాథోడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దాడి చేసిన వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వివరించారు.

## ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసిన దృశ్యం

**నంగునూర్, మార్చి 7, ప్రభాతవార్త :** అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు రాజగోపాల్‌పేట ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. గురువారం తెల్లవారుజామున అక్కనపల్లి గ్రామానికి చెందిన అరు ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు రాజగోపాల్‌పేట ఎస్ఐ అక్కనపల్లి గ్రామ పెద్ద వాగులకు వెళ్లి నూనె రాజు, జంగోని శ్రీకాంత్, సందెబాయిన మల్లేశం, తిప్పని చంద్రశేఖర్, పుదరి వంశీ, గొనెపల్లి మల్లయ్యల ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

## 58.30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

అక్రమంగా నిల్వచేసిన పిడిఎస్ బియ్యంను స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

**మునిపల్లి, మార్చి 7, ప్రభాతవార్త:** పేదలకు ప్రభుత్వం పంపిణి చేస్తున్న రేషన్ బియ్యం (పిడిఎస్ బియ్యం)ను అక్రమంగా తరలిస్తుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్న సంఘటన గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...జిల్లా ఎస్పి సిహెచ్ రూపేష్ చెన్నూరి ఆదేశాల మేరకు గురువారం మండల పరిధిలోకి కంకోల్ గ్రామంలో బి సంతోష్ కుమార్, సదాశివపేటలోని బసవేశ్వర వాడకు చెందిన మ్యాదం మల్లేశం తమ కిరాణా దుకాణంలో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యంలను గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇరువురి వద్ద నుంచి అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకుని ఇరువురిని సదాశిపేట పోలీసుఠాణాకు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తగా డిసి పని చేస్తున్నారు

### బిఆర్ఎస్ కార్పొరేటర్లు.. డిసిపై పోలీసులకు ఫిర్యాదు

మీడియాతో కార్పొరేటర్లు

అల్వాల్, మార్చి 7 ప్రభాతవార్త: అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ కాంగ్రెస్ కార్యకర్తగా పని చేస్తున్నారని బిఆర్ఎస్ కార్పొరేటర్లు, నేతలు ధ్వజమెత్తారు. గురువారం అల్వాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో డిసి పనితీరుపై వారు ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. ఎల్ఆర్ఎస్‌పై ధర్నా సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తనను బెదిరించారని పోలీసులకు డిసి శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు చేశారు. డిసి ఫిర్యాదుతో ఎమ్మెల్యేతో పాటుగా ఇద్దరు బిఆర్ఎస్ నేతలుపై కేసులు నమోదు అయ్యాయి. కేసులు నేపథ్యంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనీల్ కిషోర్, డోలి రమేష్, పరమేష్‌లు మట్లాడుతూ అక్రమ కేసులకు తాము భయపడేది లేదన్నారు. ఆందోళన సందర్భంగా ఎమ్మెల్యే ఉన్నారనే కనీస గౌరవం లేకుండా అరగంటకు పైగా కారులోనే కూర్చున్న డిసిని ఏమి అనాలని ప్రశ్నించారు. ధర్నా చేస్తున్న వారి పైకి కారును తీసుకుని రావడం ఎంత వరకు సమంజసమని తెలిపారు. ఈ సమావేశంలో నేతలు అనీల్ కిషోర్, హనుమంతరావు, మదుసూధన్ రెడ్డి, మోసిన్, మల్లేష్ గౌడ్ ఇతర నేతలు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా మహాశివరాత్రి.. బ్రహ్మోత్సవాలు

నాంపల్లి, మార్చి 7 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ వారి ఆధ్వర్యంలో గాంధీనగర్ ఎస్‌బిహెచ్ కాలనీ వద్దనున్న అతిపురాతన శ్రీ సంగమేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని 9 శనివారం వరకు ఆలయ సంప్రదాయానుసారం మహాశివరాత్రి ఉత్సవాలు, పంచదశ వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలు గణపతిపూజ, పుణ్యాహవాచనం, ఋత్విగ్వరణం, మృత్సంగ్రహణం, అంకురారోపణ, అఖండ దీపారాధన, వాస్తుపూజ, వాస్తుహోమం, ధ్వజపటాధివాసం తదితర కార్యక్రమాలతో ప్రారంభమై గురువారం ఉదయం 8.30ల నుండి యాగశాల ప్రవేశం, సోమకుంభ స్థాపన, అగ్నిప్రతిష్ట, గణపతిహోమం, మూలమంత్ర, మూర్తిమంత్ర హోమములు, ధ్వజాధిహోమం, ధ్వజారోహణం, రాత్రి 7గంటల నుండి భేరి పూజ, తాడనం, నిత్య హోమం, పూర్ణాహుతి, బలిహరణం, నివేదన, తీర్థప్రసాద వితరణలు వేదపండితులు, అర్చకస్వాములు మంత్రోచ్చారణలతో దివ్యంగా జరుపబడ్డాయి.

## రంజాన్ పండుగకు పటిష్టమైన ఏర్పాట్లు

### ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త: రాబోయే రంజాన్ పండుగకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. రంజాన్ పండుగ సమీపిస్తున్న సందర్భంగా గురువారం భోలక్‌పూర్‌లోని ఆర్యవైశ్య భవన్‌లో వివిధ శాఖల అధికారులతో, ముషీరాబాద్‌లోని వివిద మజీద్‌ల పెద్దలతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంజాన్ పండుగ సందర్భంగా మజీద్‌లకు కావల్సిన సౌకర్యాల గురించి ముస్లిం పెద్దలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా మజీద్‌లలో, మజీద్ పరిసరాలలో 24 గంటలూ విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఎంహెచ్ఓ మైత్రేయి, వాటర్ వర్క్స్ నారాయణగూడ డీజీఎం రామకృష్ణ, స్ట్రీట్ లైట్ డీజీఎం జ్యోతిర్మయి, జీహెచ్ఎంసీ డిఈ సన్నీ, అంజుమన్ అధ్యక్షులు అఫ్జర్ అలీ, ఐరన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఆదమ్, జమా మజీద్ అధ్యక్షులు మహ్మద్ నజీర్ అలీ, ఫాతిమా మజీద్ అధ్యక్షులు ఎం.జహంగీర్, భోలక్‌పూర్ నాయకులు మహ్మద్ అలీ, రహీం, చాంద్‌పాషా, ఇస్మాయిల్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ధర్నా హాస్యాస్పదం: కాంగ్రెస్ నేత కిషోర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న కిషోర్‌రెడ్డి

దుండిగల్, మార్చి 7 ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు దయ్యాలు వేదాలు వల్లించి నట్లుగా ఉన్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొంగునూరి కిషోర్‌రెడ్డి హెచ్చేవా చేశారు. బిఆర్ఎస్ ధర్నా తీరుపై గురువారం ఆయన డి.పోచంపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్‌పై బిఆర్ఎస్ చేపట్టిన ధర్నా హాస్యాస్పదంగా ఉంది. 20లక్షలకు పైగా ఎల్ఎఆర్ఎస్ ధరఖాస్తులను పెండింగ్‌లో పెట్టిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది. పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్‌లను క్లియర్ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తుంటే బిఆర్ఎస్ అడ్డుకునే ప్రయత్నం చేస్తుంది. మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు మాట్లాడుతున్నారని, దళితుడు ముఖ్యమంత్రి, కేజి టూ పీజి విద్య, ప్రతి దళితునికి దళితబంధు, ఉచితంగా డబుల్‌ఇండ్లు ఇస్తామని మోసం చేసింది వారి బిఆర్ఎస్ పార్టీ కాదా అన్నారు. ప్రజలను మోసం చేసినందుకే అధికారాన్ని ఊడదీసి ప్రతిపక్షంలో కూర్చోబెట్టిన ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్‌కు బుద్ధి రాలేదన్నారు. మేడిగడ్డ పిల్లర్లు ఎందుకు కుంగినయ్, లిక్కర్‌స్కామ్ కవిత ఎందుకు ఇరుక్కుందని కెసిఆర్ ఇంటి ముందు బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేస్తే బాగుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సాదుయాదవ్, ప్రేమ్‌కుమార్, ఎండి.అక్బర్, కుమార్‌యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మహిళలకు సముచిత స్థానం ఇచ్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ : బండి రమేష్

మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 7, ప్రభాతవార్త : మహిళలకు సముచిత స్థానం ఇచ్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలానగర్ పార్టీ కార్యాలయంలో గురువారం మల్కాజగిరి పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్ ఆర్సిపి ఇంచార్జీ వనజ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు వందమందితో ఆమె బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం బండి రమేష్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయడానికి ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై ముందుకు వస్తున్న నేతలకు నాయకులకు కార్యకర్తలకు స్వాగతం పలుకుతున్నామన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్‌రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు, ఉపాధ్యక్షరాలు పుష్పారెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షరాలు రేష్మ, సాధుప్రతాప్‌రెడ్డి, కెపిహెచ్‌బి డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, స్వరూప, మేకల, మైఖేల్, దేవసహాయం, సంజీవరావు, ఫణీంద్ర, సుజాత, వాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ 2022-23

ఆర్టీసీ ఎండి చేతులమీదుగా అవార్డును అందుకుంటున్న వరప్రసాద్

మలక్‌పేట, మార్చి 7 ప్రభాతవార్త : కళాభవన్‌లో గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ 2022-23 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, విసి అండ్ ఎండి సజ్జనార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేడారం జాతరలో పని చేసి మంచి ప్రతిభను కనబరిచిన సిబ్బందికి, సూపర్‌వైజర్స్, డిపో మేనేజర్‌లకు, డిప్యూటీ మేనేజర్‌లకు, రీజినల్ మేనేజర్‌లకు అదే విధంగా దసరా పండుగ సంధ్భంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేసి లక్కీ డ్రా విన్నర్‌లకు బహుమతి ప్రధానం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫెర్మా ఫార్మెన్స్ ఆధారంగా 2022-23 సంవత్సరానికిగాను మొత్తం 11 రీజియన్‌లలో హైదరాబాద్ రీజియన్ మొదటి స్థానంలో నిలిచింది. హైదరాబాద్ రీజినల్ మేనేజర్ వరప్రసాద్ వారి టీమ్‌తో బహుమతులను అందుకున్నారు. అదేవిధంగా దిల్‌సుక్‌నగర్ డిపో మేనేజర్ డి.హరి బెస్ట్ డిపో మేనేజర్‌గా మంత్రి ప్రభాకర్, సజ్జనార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. దిల్‌సుక్‌నగర్ డిపో అసిస్టెంట్ మేనేజర్ వెంకన్న, ఎడిసిలు ఎంవిఎన్‌రావు, ఎస్.బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధితోనే దేశం పురోభివృద్ధి

సైఫాబాద్, మార్చి 7 ప్రభాతవార్త: మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని లోకదళ్ పార్టీ జాతీయ కార్యదర్శి పి.వెంకటరాజేశ్వర్‌రావు చెప్పారు. దశాబ్దాలపాటు చట్టసభలలో మహిళా బిల్లు పెండింగ్‌లో కొనసాగి ఎట్టకేలకు బిల్లు పాసైన నేపథ్యంలో మహిళా బిల్లును వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లోక్‌దళ్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన మహిళా విభాగం నాయకురాలు రత్నకుమారి మాట్లాడుతూ మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు చేపట్టాయని కాని అమలు జరగడం లేదని, అంతే కాకుండా మహిళలపై రోజురోజుకు హింస, దాడుల, హత్యలు, అత్యాచారాలు, వేధింపులు జరుగుతున్నాయని చట్టాలు ఉన్న అమలు జరగడం లేదని ఆరోపించారు. మహిళలకు సంపూర్ణంగా రక్షణ కల్పించాలని కోరారు. మహిళా విభాగం ప్రతినిధులు లత, లావణ్య, మంగమ్మ, సుభ ధ్ర, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో రైల్ పరుగులు పెట్టించాలి

సైఫాబాద్, మార్చి 7 ప్రభాతవార్త: జెబిఎస్ నుంచి ఫలక్‌నుమా కారిడార్ 11 గ్రీన్ లైన్‌లో భాగంగా ఎంజిబిఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5 కిలోమీటర్లు ఇస్తీర్ణంలో మొదటి దశ హైదరాబాద్ మెట్రో రైలు పనులకు సిఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం శంకుస్తాపన చేయడం ఓల్డ్ సిటి మెర్రటో రైల్ జెఎసి పోరాటాల విజయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఇ.టి.నర్సింహ్మా చెప్పారు. అలాగే ఫలక్‌నుమా నుంచి చాంద్రాయణగుట్ట వరకు మరో 1.5 కిలో మీటర్ పొడిగించి కొత్త ప్రణాళిక ప్రకారం చాంద్రాయణగుట్ట స్టేషన్‌ను ప్రధాన ఇంటర్ ఛేంజ్ స్టేషన్‌గా అభివృద్ధి చేసి నాగోల్ నుంచి రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వరకు మెట్రో రైల్‌ను పొడిగించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## ఉచిత వైద్య శిబిరాలను

### సద్వినియోగపరుచుకోండి : కార్పొరేటర్ దొడ్ల

మందులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 7, ప్రభాతవార్త : ఉచిత వైద్య శిబిరానలు ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం యువశక్తి మహిళా మండలి ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్ వారి సహకారంతో ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పిజెఆర్ నగర్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాశినాథ్‌యాదవ్, భాస్కర్, యాదగిరి, మహేష్, హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు తూటె విజయ్ కుమార్, సామాజికవేత్త మధుబాబు చికిలే, యువశక్తి మహిళా మండలి అధ్యక్షరూలు గణిత, సభ్యులు మాధురి, సరిత, వాసంతి, రాధిక, ఫణికుమార్, మల్లారెడ్డి హాస్పిటల్ బృందం పాల్గొన్నారు.

## చిన్న అనంతగిరి శివాలయంలో వైభవంగా శివరాత్రి మహోత్సవాలు


శివరాత్రి మహోత్సవాలలో పాల్గొన్న భక్తులు

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 7 ప్రభాతవార్త : రాంబాగ్‌లోని చిన్న ఆనంతగిరి శివాలయంలో గురువారం అత్యంత వైభవంగా శివరాత్రి మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ దేవాలయం కమిటి ప్రతినిధులు అన్ని ఏర్పాట్లు చేశారు.గురువారం గణపతి హోమం,సుప్రభాత సేవా కార్యక్రమాలు,దేవత విగ్రహాలకు అభిషేకం కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో ప్రణవ భక్త సమాజం అధ్యక్షులు మొంద్ర నరసింహ, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్, కార్యదర్శి కొండమీది హరినాథ్,కోశాధికారి ఎస్.బి.హరినాథ్,ప్రధాన సలహాదారులు కొలన్ సుభాష్ రెడ్డి,మ్యాడమ్ రామేశ్వర రావు,మొంద్రా కొమరయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పిసివోస్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన

హైదరాబాద్, మార్చి 7,ప్రభాతవార్త: ఫెర్నాండెజ్ క్లినికల్ న్యూట్రిషియన్ డిపార్ట్‌మెంట్, డైటిక్స్ ఇండియా అసోసియేషన్ ఫర్ పెరెంటల్, ఎంటరల్ న్యూట్రిషన్ (ఐఏపీఈఎన్) తెలంగాణ చాప్టర్‌తో కలిసి కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యూకేషన్ ( సిఎంఈ) కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో డయాగ్నటిస్ టు వెల్‌బీయింగ్, రీసెంట్ అప్‌డేట్స్ పేరిట పాలిస్టిక్ ఓవేరియన్ సిండ్రోమ్ (పిసివోఎస్)పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యంగా హార్మోనల్ ఇంబ్యాలెన్స్, నూట్రియెంట్ మేనేజ్‌మెంట్‌పై దృష్టిపెట్టింది. ఈసందర్భంగా ఫెర్నాండెజ్ ఛీఫ్ డైటీషియన్ అండ్ హెచ్ వోడి లతా శశి మాట్లాడుతూ పిసివోస్ మేనేజ్‌మెంట్‌పైన సిఈఎంఈ 2024కు అతిథ్యమివ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఐఏఈఎన్ భాగస్వామ్యంతో వివిధ విభాగాల్లో నిష్ణాతులైన పలువురు నిపుణులతో కలిసి పనిచేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇందులో జంటనగరాల్లోని వివిధ సంస్థలకు చెందిన అబ్స్ట్రిషియన్స్, గైనకాలజిస్టు, ఫిజియోథెరపిస్టులు, డైటీషియన్స్, క్రిటికల్ కేర్ ఎక్స్‌పర్ట్ భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈచర్చలో హైదరాబాద్, సికింద్రాబాద్‌కు చెందిన 120 మందికి పైగా డైటెక్టివ్ ప్రొఫెషనల్స్, న్యూట్రిషన్ ఫ్యాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ఐదుగురు అరెస్ట్

రాత్రి ఎంఎపహాడ్‌లో అదే ప్రాంతానికి చెందిన ఫహీం (21) అనే యువకుడిని హత్య చేశారు.ఈ కేసులో యాసిన్, మహ్మద్ అబ్దుల్ మినహాజ్,మహ్మద్ ఖయ్యం,ఒబైద్ ఖురేషీలను పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసును అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గండిపేట మండలం కోకాపేట్ గ్రామానికి చెందిన మంగలి కృష్ణకి రూ.52.వేల సీఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి

## మహిళా సమస్యలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి

### సీఐటియూ నగర అధ్యక్షులు జే.కుమారస్వామి

సీఐటియూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం

హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త: మహిళా సమస్యలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని సీఐటియూ నగర అధ్యక్షులు జే.కుమారస్వామి డిమాండ్ చేశారు. గురువారం అందర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అంబర్‌పేటలోని భవన నిర్మాణ కార్మికుల లేబర్ అడ్డా బతుకమ్మ కుంటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు నేటికీ మహిళలను ద్వితీయశ్రేణి పౌరులుగానే చూస్తూ వారి హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తూ ఉన్నా ఇంకా వారిని చిన్నచూపు చూస్తున్నారని, భవన నిర్మాణ కార్మికుల అడ్డాలో మహిళలకు కనీస సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, లేబర్ అడ్డాలపై మంచినీటి సౌకర్యం, మూత్రశాలలు, షెడ్లు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. సీఐటియూ అంబర్‌పేట కన్వీనర్ జి.రాములు, కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.సుబ్బారావు, అడ్డా నాయకులు వీర్య, తిరుపతి, మహిళా నాయకులు కాంతి, వీరమ్మ, రాణి, రమ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు సమస్యను పరిష్కరించాలి

బండ్లగూడ కార్పొరేషన్‌లోని 18.వ,వార్డులో కరెంటు సమస్యను పరిష్కరించాలని ఏడీఇకి వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ శ్రీలత సురేష్‌గౌడ్

నార్సింగి, మార్చి 7 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లోని 18.వ,వార్డు పరిధిలో కరెంటు సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్ ఏడీఇకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18.వ,వార్డు పరిధిలోని శ్రీసాయి కాలనీ, వివేకానంద కాలనీ, ఓంనగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, వీరబ్రహ్మేంద్ర కాలనీ, తరుచూ కరెంటు సరఫరాలో హెచ్చు తగ్గులు వస్తుండడం వలన విద్యుత్ పరికరాలు, సామాగ్రీ కాలిపోతున్నాయన్నారు. వేసవి కాలం కావడం వలన విద్యుత్ వాడకం అధికమైందని, డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరఫరా లేక పోవడం వల్లనే ఈ సమస్య ఏర్పడుతుందని తెలిపారు. మున్సిపల్ నిధులతో కొన్ని కాలనీల్లో వేసిన కరెంటు స్థంభాలకు త్రిఫేజ్ కరెంటు వైర్లను లాగాలని, కరెంటు సరఫరాలో హెచ్చు తగ్గులు లేకుండా కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని కోరినట్లు శ్రీలత గౌడ్ తెలిపారు. ఇందుకు ఏడీఇ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారని వివరించారు.

## 9న గ్లోబల్ ఎడ్యూకేషన్ ఫెయిర్

హైదరాబాద్, మార్చి 7,ప్రభాతవార్త: విద్యార్థుల తమ ఉన్నత విద్యాభ్యాసం, ఉత్తమ ఎంపికలను చేయడానికి అవసరమైన మార్గదర్శకాలు, సలహాలు అందించేందుకు ఈనెల 9న బంజారాహిల్స్‌లో హయత్‌ప్లేస్‌లో గ్లోబల్ ఎడ్యూకేషన్ ఫెయిర్ ను నిర్వహించనున్నట్లు గ్లోబల్‌ట్రీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకర్ అలపాటి తెలిపారు. ఈమేరకు గురువారం బేగంపేట్‌లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విదేశాల్లో విద్యను అభ్యసించాలన్న ఆశ విద్యార్థుల్లో పెరుగుతుందన్నారు. ఈనేపథ్యంలో యుకె, ఆస్ట్రేలియా, సింగపూర్, దుబాయ్, ఐర్లాండ్, యూరప్‌దేశాల్లోని 30 అగ్రశ్రేణి విశ్వద్యాయల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు వారితో నేరుగా సంప్రదించి కాలేజీ కోర్సులు , ఫీజులు, స్కాలర్‌షిప్ వంటి విషయాలు తెలుసుకోవచ్చునన్నారు. కావున విద్యార్తులందరూ అధిక సంఖ్యలో హాజరై ఫెయిర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రంగానగర్ కాలనీ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అలంకరణ

## ఆలయాల అలంకరణ

కుత్బుల్లాపూర్, మార్చి 7 ప్రభాతవార్త : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దేదీప్యమానంగా శివాలయాల అలంకరణ జరుగుతుంది. చింతల్ డివిజన్ రంగానగర్‌కాలనీలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగాణం గత కొన్ని రోజులుగా అలంకరణలో ప్రత్యేకత ఉట్టిపడేలా కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. రంగానగర్ సంక్షేమసంఘ అధ్యక్షులు, ఆలయకమిటీ నిర్వాహకులు బండారు వరప్రసాద్‌గుప్తా నాయకత్వంలో శివరాత్రి పర్వదిన ఏర్పాట్లలో పోటీపడుతున్నారు. విద్యుత్‌దీపాల కాంతులతో అంగరంగ వైభవంగా అలంకరణ ఏర్పాట్లను నిర్వహిస్తున్నట్లు బండారు వరప్రసాద్‌గుప్తా తెలిపారు. శివరాత్రి ఉదయం ఐదుగంటల నుండి ప్రారంభమయ్యే ప్రత్యేక పూజాకార్యక్రమాలు రాత్రిమొత్తం జాగారాలతో, భజనలు, కీర్తనలు, శివపార్వతుల కళ్యాణంతో కన్నులపండువగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## రోడ్డు పక్కన గుర్తు తెలియని మృతదేహం

సికింద్రాబాద్, మార్చి 7 ప్రభాతవార్తః రోడ్డు పక్కన పడిఉన్న గుర్తు తెలియని వ్యక్తి మీతదేహాన్ని చిలకలగూడ పోలీసులు స్వాధీనం చేసుకొని గాంధీమార్చురికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిలకలగూడ చౌరస్తా నుండి చిలకలగూడ వచ్చే దారిలో రోడ్డు పక్కన ఫుట్‌పాత్‌పై గుర్తుతెలియని (28) మృత దేహం పడి ఉండగా సమాచారం అందుకున్న పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుడి ఒంటిపై గాయాలు కనిపిస్తుండడంతో పోలీసులు ఎక్కడో హత్యచేసి ఇక్కడ పడేసినట్లుగా భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## స్కూళ్లలో వారానికి ఒక్కరోజైన మార్షల్ ఆర్ట్స్ నేర్పించాలి

### సినీనటుడు సుమన్ తల్వార్

హైదరాబాద్, మార్చి 7,ప్రభాతవార్త: రెండు తెలుగు రాష్ట్రాలల్లో విద్యార్థులకు వారానికి ఒక్కరోజైనా మార్షల్ ఆర్ట్స్ కార్యక్రమం నిర్వహించాలని సినీహీరో తల్వార్ సుమన్ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో షోట్‌కన్ కరాటే అండ్ కుంగ్‌ఫూ అకాడమీ ఆఫ్ ఇండియా ఫౌండర్ సి.రాజు ఆధ్వర్యంలో బ్లాక్ బెల్ట్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. దీనికి సుమన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ భారతదేశంలో మహిళలకు తగిన గౌరవం దక్కడం లేదని వారికి పూర్తిస్థాయిలో రక్షణ కల్పించినప్పుడే సమాజం గర్విస్తుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమపిల్లలను మార్షల్‌ఆర్ట్స్ చేర్పించి ప్రోత్సహించాలని తద్వారా తమను తాము రక్షించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు ఇది అవసరని పాఠశాలల్లో దీనికి ప్రత్యేక క్లాసులు పెట్టాలన్నారు. ఈసందర్భంగా కరాటే విద్యార్థులకు బ్లాక్‌బెల్టులు సర్టిఫికేట్లు ప్రధానం చేశారు.

## ప్లాటు కబ్జా కేసులో బిఆర్ఎస్ మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ అరెస్టు

గచ్చిబౌలి, మార్చి 7 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎర్

మాట్లాడుతున్న సిఐ శ్రీను

## చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**చేర్యాల, మార్చి 7, ప్రభాతవార్త :** మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై విదా ్యర్థిని, విద్యార్థులకు చేర్యాల సిఐ ఎల్.శ్రీను, ఎస్సై దామోదర్ అవ గాహన కల్పించారు. గురువారం సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషన్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రతిభ డిగ్రీ కళాశాలలోని విద్యార్థిని, విద్యార్థులతో వారు మాట్లాడుతూ మహిళల రక్షణకు ఉన్న చట్టాలు సైబర్ నేరాలు, గుడ్‌టచ్ బాడ్ టచ్ గురించి తెలియజేశారు. బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే పరిణామాలు ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్స్, డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలు వాడటం వల్ల జరిగే పరిణామాల గురించి వివరించారు. కమ్యూనిటీ పోలిసింగ్‌లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందన్నారు. అన్‌లైన్ మోసాలు, వరకట్నం తదితర అంశాల గురించి విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అమరేందర్‌రెడ్డి, అధ్యా కులు, హుస్నాబాద్ షిటీమ్‌బృందం సదయ్య, హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్ళు కృష్ణ, శివకుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పాఠశాల బృందం

**చేర్యాల, మార్చి 7, ప్రభాతవార్త :** చేర్యాల, మద్దూరు, దూళ్మిట్ట మండ లాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాని ్న ఆయా పాఠశాలల, కార్యాల యాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆకుసూరు లోని ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ ఎం.ఐలయ్యతో పాటు ఉపాధ్యా యులు, సిబ్బంది కలిసి మహిళా ఉపాధ్యాయులు సుజాత, శైలజ,సావిత్రి, రమతో పాటు సిఆర్‌పి రజిని, అటెండర్ భాగ్యమ్మ పారిశుధ్య కార్మికురాలు ప్రమీలాలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్న ఈ ఆధునిక యుగంలో సాధికారత సాధించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి : కొమ్మూరి

సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కొమ్మూరి

**చేర్యాల, మార్చి 7, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం చేర్యాల మండలం ముస్త్యాల, దొమ్మాట గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ జనగామ నియోజక వర్గానికి ప్రత్యేంగా నిధులు తెచ్చి మరింత అభివృద్ధి చేస్తానని, పదవులు ఉన్నా లేకున్నా ప్రజల కోసం సేవచేయడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మద్దూరు జెడ్పీటీసి గిరికొండల్‌రెడ్డి, నాయకులు కొమ్మురవి, ముస్త్యాల యాదగిరి, కాటం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ఆటల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్/బెజ్జంకి, మార్చి 7,ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం మండల పరిధిలోని పొన్నాల సమీపంలోని వికాస్ హైస్కూల్‌లో మహిళ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు క్రీడ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు క్రీడ పోటీల్లో ఉత్సహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలలో ఆటపాటలతో అలరించారు. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మధుమోహన్, ఉపాధ్యాయులు రవి, తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జంకిలో...**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని దాచారం గ్రామంలో ఎంపిటిసి కొలిపాక రాజు అధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జడ్పీటిసి కనగండ్ల కవిత కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నేడు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. అనంతరం ఎంపిటిసి కొలిపాక రాజు, జడ్పీటిసి కనగండ్ల కవిత, గ్రామంలో పలు శాఖల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులను శాలువాలతో సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**శ్రీవాణి స్కూల్‌లో...**

**సిద్దిపేట రూరల్, మార్చి 7, ప్రభాతవార్త :** ఎంతో మంది మహిళలు తమ హక్కుల సాధన కోసం పోరాటాలు చేశారని..అ పోరాట ఫలితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవమని శ్రీవాణి స్కూల్ డైరెక్టర్ సి.హెచ్.సత్యం అన్నారు. సిద్దిపేట పట్టణంలోని భారత్‌నగర్‌లో గల శ్రీవాణి స్కూల్‌లో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పురుషులతో సమానంగా మహిళలు సైతం ముందుకు వస్తున్నారని తెలిపారు. ప్రపంచలో మహిళ పట్ల ఉన్న వివక్షను బద్దలు కొట్టడమే ఈ ప్రత్యేక దినోత్సవ ప్రధాన లక్ష్యమన్నారు. పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయులు ఉపన్యాసాలతో మహిళ హక్కులను తెలియజేశారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మెమోంటోలు అందించి సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

# నేడు మల్లన్న సన్నిధిలో 'పెద్దపట్నం'

**కొమురవెల్లి, మార్చి 7, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామివారి బ్రహ్మోత్సవాలలో కీలకఘట్టమైన పెద్ద పట్నంను ఈనెల 8న మహా శివరాత్రి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ వర్గాలు తగు ఏర్పాట్లు పూర్తిచేశారు.ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నట్లు ఈవో ఎ.బాలాజీ తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయం ఎదురుగా తోటబావి ఆవరణలో శ్రీమల్లికార్జున స్వామి వారి కళ్యాణవేదికవద్ద శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒగ్గు పూజారులు పట్నం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. స్వామివారి కళ్యాణోత్స వం, పెద్దపట్నం, అగ్నిగుండాల కార ్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ.

**భక్తుల నమ్మకానికి ప్రతిరూపం పెద్దపట్నం...**

కొమురవెల్లి మల్లికార్జునస్వామి భక్తుల నమ్మకానికి ప్రతిరూపమే పెద్దపట్నం నిర్వహిస్తుండడంతో భక్తులు భారీగా తరలివచ్చి పెద్దపట్నం దాటనున్నారు.ఒగ్గు పూజారులు పంచరంగులతో తయారు చేసిన పట్నం వద్ద జానపద రీతిన పాటలు పాడుతూ స్వామి వారి కళ్యాణోత్సవాన్ని నిర్వహించే కార్యక్రమమే పెద్దపట్నం. మహా శివరాత్రి సందర్భంగా లింగోద్భ వకాలం రాత్రి 12 గంటలకు శ్రీమల్లికార్జున స్వామి వారికి అర్చకులు మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఆలయ అర్చకులు రాజగోపురం, రాతి గీరలు తదితర ప్రాంతాలతో ఊరేగింపు నిర్వహించి ఆలయంలోకి విగ్రహాలను తీసుకుపోతారు. ప్రత్యేక పూజల అనంతరం రాత్రి 2 గంటల సమయంలో ఒగ్గు పూజారులు భక్తిశ్రద్ధలతో పంచ రంగులు(కుం కుమ, పసుపు, తెలుపు(బియ్యం పిండి), తంగెడు పిండి గులాలు) చూర్ణాలను కలిపి ముగ్గగా వేసి పట్నంగా తయారుచేస్తారు. పట్నం తయారుచేసిన అనంతరం మల్లికార్జునసా ్వమివారి ఉత్సవ విగ్రహా లను పట్నం వద్దకు అర్చకులు తీసుకవచ్చి పూజలు నిర్వహించి ప్రదక్షణలు చేసి గర్భాలయంలోకి తీసుకుపోగానే భక్తులు పెద్ద పట్నం దాటి స్వామి వారిని మూల విరాట్‌ను దర్శనం చేసుకుంటారు.

పెద్ద పట్నం(ఫైల్‌ఫొటో)

మాట్లాడుతున్న ఎస్ఈ మోహన్‌రెడ్డి

## విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకుంటాం

### ఎస్ఈ మోహన్‌రెడ్డి

**హుస్నాబాద్, మార్చి 7, ప్రభాతవార్త :** వేసవిలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఉండేదుంకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని సిద్దిపేట ఎస్ఈఈ మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని డిఈఈ కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఎండాకాలంలో ప్రజలకు విద్యుత్ అంత రాయం ఏర్పడకుండా ఉండేందుకు సంబదిత అధికారులందరితో ఎప్పటి కప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ అవసరమైన చోట మరమ్మత్తులు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్థంబాలు ఏర్పాట్లు చేస్తునామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం ద్వార ఇంటింటికి 200ల యూనిట్ల చొప్పున ఉచితంగా అందిస్తున్న విద్యుత్‌ను అర్హులంతరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న నమోదు కాపీతో పాటు వినియోగ దారుల ఆదార్,రేషన్,సర్వీస్ నెంబర్,మొబైల్ నంబర్లు అందించిన వారికి ఇదివరకే జీరో బిల్లులు అందించామని,ఈసారి జీరో బిల్లు రానివారు ఆందోళన చెందకుండా అందుకు కావాల్సిన పత్రాలతో మండల ప్రజాపరిషత్,మున్సిపల్ కార్యాలయాలకు వెళ్లి ఆన్‌లైన్ చేయించుకుంటే వెంటనే వారికి కూడా జీరో బిల్లు పొందే అవకాశం ఉందన్నారు.ఈ అవకాశం ప్రతీ రేషన్‌కార్డు దారునికి ఉంటుందని,ఒక్క రేషన్ కార్డుపైన ఒక్క సర్వీస్ నంబర్‌కు 200ల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందుతుందని దీనికి కిరాయి ఇండ్లలో ఉండేవారు సైతం అర్హులేనన్నారు.ఈ జీరోబిల్ జిల్లా వ్యాప్తంగా 96శాతం మంది ఈ పథకానికి అర్హులవుతున్నార న్నారు. జిల్లాలో మొత్తం కనెక్షన్‌లు 3లక్షల 5వేల వరకు ఉన్నాయని అందు లో హుస్నాబాద్ పరిధిలో దాదాపు 27వేల కనెక్షన్‌లు ఉండగా 13వేల మందికి ఇదివరకే జీరో బిల్లులు అందించామని ఇంకా బిల్లుల పంపిణీ జరుగుతుందన్నారు. సమావేశంలో డిఈఈ దుర్గా శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

## మర్కుక్ ఎస్ఐని సన్మానించిన మ్యాకల కనకయ్య

**మర్కుక్, మార్చి 7 (ప్రభాతవార్త):** మర్కుక్ మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన మధుకర్‌రెడ్డిని గురువారం బిఆర్ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల విషయంలో పోలీసులకు తాము అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆయనతో పాటు మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, మొర్సు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## గిరిజనులను ఒక తాటిపైకి తెచ్చిన గొప్ప వ్యక్తి సేవాలాల్ మహారాజ్

**అక్కన్నపేట, మార్చి 7, ప్రభాతవార్త :** గిరిజనులను ఒకతాటిపైకి తీసు కొచ్చిన గొప్పవ్యక్తి శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ అని మాజీ ఎమ్మెల్సి రాములు నాయక్ అన్నారు. గురువారం చౌటుతండాలో సేవాలాల్ 285వ జయంతి ఉత్సవాలు ధరావత్ తిరుపతినాయక్ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా హాజరై బోగ్‌బండార్ కార్యక్రమం నిర్వహించారు. అనం తరం మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గుడి ఎవరు నిర్మించినా విగ్రహాన్ని ఇచ్చేందుకుసిద్ధంగా ఉన్నానన్నారు. కార్యక్రమంలో అక్కన్నపేట తాజా మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి,కర్ణకంటి మంజూలరెడ్డి,రమేష్‌నాయక్,హుస్నాబాద్ 14వవార్డు కౌన్సిలర్ భూక్య సరోజనతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి వేడుకల దృశ్యం

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

## చెత్త రహిత పట్టణంగా మార్చుకుందాం

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్, మార్చి 7, ప్రభాతవార్త :** హుస్నాబాద్‌ను చెత్త రహిత పట్టణంగా మార్చుకుందామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు.గురువారం తెలంగాణ బెసిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని 4వవార్డు ప్రజలకు తడి,పొడి చెత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన చైర్‌పర్సన్ ముందుగా వారికి చెత్త బుట్టలను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు ఇంటి వద్దనే చెత్తను తడి,పొడి ,హానికరమైన చెత్తలను వేరు చేసి సిబ్బందికి అందించాలన్నారు.ప్లాస్టిక్‌కు బదులుగా బట్ట సంచులను వాడాలని,చెత్తను మురుగు కాలువల్లో పడవేయకూడదన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,శానిటరీ ఇన్స్‌పెక్టర్ బాల ఎల్లం, బెసిల్ ఫౌండేషన్ ఫౌండర్ ఉదయ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

**హుస్నాబాద్, మార్చి 7,ప్రభాతవార్త :** ఈనెల 12న కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో మాజీ సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మొదటి పార్లమెంట్ ఎన్నికల సభ శంఖారావానికి అక్కన్నపేట మండల ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం గురువారం హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్వహించబోయో సభ అక్కన్నపేట మండలంతో పాటు,అన్ని గ్రామాల వ్యాప్తంగా సభకు భారీ సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అక్కన్నపేట ఎంపిపి మాలోతు లక్ష్మీబీలునాయక్,జడ్పిటిసి భూక్య మంగ శ్రీనివాస్,పార్టీ మండల అధ్యక్షులు పెసరు సాంబరాజు,శోభారాణి,లింగాల సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## పాతూరులో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**మర్కుక్, మార్చి 7 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాతూరు గ్రామం లో ఎన్ఆర్ఈజిఎస్ రూ.5 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణాన్ని గురువా రం మాజీ సర్పంచ్ అరుణ నర్సింలు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాములపర్తి మాజీ సర్పంచ్ తిరుమల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కనకయ్యగౌడ్, ఉపా ధ్యక్షుడు యాదగిరి, యూత్ మండల అధ్యక్షుడు జి.నర్సింలు, గ్రామ అధ్య క్షుడు బి.నర్సింలు, నాయకులు అంజి, నర్సింలు, వేణుగౌడ్, శేఖర్, కృష్ణ, మధు,రాజు, గ్రామస్తులు నర్సింలు, కనకయ్య, నర్సింలు,లింగం పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న నాయకులు

ఎంపిపితో పాటు మహిళా కార్యదర్శులను సన్మానించిన దృశ్యం

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : ఎంపిడివో

**ములుగు, మార్చి 7 (ప్రభాతవార్త):** మహిళలు అన్నిరంగాల్లో రాణిం చాలని ఎంపిడిఓ పివిఆర్‌కె.శర్మ అన్నారు. మహిళా దినోత్సవం పురస్క రించుకొని ములుగు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ పివిఆర్‌కె. శర్మ ఎంపిపి లావణ్యతోపాటు పంచాయతీ కార్యదర్శులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు రాజకీయాల్లో, క్రీడల్లో, విద్యలో పురుషులతో సమానంగా పోటీపడుతూ అంతరిక్షం వైపు అడుగులు వేసిన ఘనత మహిళలదేనని కొనియాడారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా వారి హక్కుల కోసం పోరాడి మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు వెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ నరసింహారావు, సూపరింటెండెంట్ రామచంద్రారావుతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో మహిళా దినోత్సవం

**గజ్వేల్ టౌన్, మార్చి 7 (ప్రభాతవార్త):**పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం గజ్వేల్ కంటి ఆసుపత్రి డాక్టర్ మహేష్, విజయశ్రీ ఆధ్వర్యంలో విద్యార్థులకు, మహిళలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మానవ శరీరంలో అత్యంత ప్రధానమైనవి కళ్ళు అని, మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు ఈనెల మొత్తం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సుమారు 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు, ఆపరేషన్లకు సంబం ధించిన సూచనలు చేశారు. ఇదిలా ఉండగా గజ్వేల్ పట్టణానికి చెందిన అమరవాది మృణాళిని 5 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా ఆమెను పాఠశాల ప్రిన్సిపాల్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే ఉచితకంటి పరీక్షలు నిర్వహించిన వైద్యులు మహేష్, విజయశ్రీలను శాలువాలతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ హరిణా పవన్, కంటి ఆసుపత్రి సిబ్బంది అంకిత, రాజ్‌కుమార్‌గౌడ్, మహిళలు పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

మహిళా ప్రజా ప్రతినిధులను సత్కరించిన దృశ్యం

**హుస్నాబాద్, మార్చి 7, ప్రభాతవార్త :** మహిళలు అన్ని రంగాల్లో రాణిం చాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. గురువారం పట్టణంలో అంతర్జాతీయ మహిళా వేడుకలు ధర్మ వీరయోగా వారి ఆధ్వ ర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మున్సి పల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ముందుగా మహిళలందరికీ మహిళా దినో త్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ రోజుల్లో మహిళలు కుటుంబ పనుల్లో పడి వారి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం లేరని,త్రీ మహిళ తన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు.ఆరోగ్యంగా ఉండాలంటే యోగా,వాకింగ్ లాంటి కార్యక్రమాలు చేయాలన్నారు.అనంతరం ధర్మ వీర యోగా వారు మహిళా ప్రజా ప్రతినిధులను శాలువాలతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,కౌన్సిలర్లు కొంకటి నళినిరవి,బోజు రమాదేవిరవీందర్, వాల సుప్రజనవీన్‌రావు, పాల్గొన్నారు.

## దేశ సంస్కృతికి పట్టుకొమ్మలు మహిళలు : ప్రిన్సిపాల్

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

**హుస్నాబాద్, మార్చి 7, ప్రభాతవార్త :** దేశ సంస్కృతికి పట్టకొమ్మలు మహిళలు అని ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి అన్నారు.గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళలు శక్తివంతులని, వారు తలచు కుంటే కాని పని ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కమటీ అధ్యక్షురాలు డా ఏలూరి కోమల, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి బూర్ల వెంకటేశ్వర్లు,పంజాల పద్మ,అధ్యాపకులు రాజ్యలక్ష్మి, గ్లోరి, జ్యోష్ణ, శ్రీనివాస్, రమేష్, నవీన్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

**మహిళా సాధికారత సాధించినప్పుడే సమాజంలో గౌరవం : సిడిపివో**

మహిళా సాధికార సాధించినప్పుడే సమాజంలో గౌరవం లభిస్తుందని సిడిపివో జయశ్రీ అన్నారు. గురువారం పట్టణంలోని సర్ సివి రామణ్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వ హించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కాయిత నారాయణరెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.

**పారిశుధ్య కార్మికులకు సత్కారం...**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం హుస్నాబాద్ మున్సిపాలిటీలో పారిశుధ్యకార్మికులతో పాటు మెప్మా ఆర్పిలను బిజెపి మహిళా మోర్చ ఆధర్యంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు లక్కిరెడ్డి తిరుమల శాలువాలతో ఘనంగా సత్కరించారు.సత్కరించిన వారిలో బిజెపి పట్టణ అధ్యక్షులు,కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్,కోమటి స్వర్ణలత,నాయకులు వేణుగోపాల్‌రావు,తోట స్వరూప, శారధ, సమ్మయ్య, లక్ష్మన్, రాంప్రసాద్, భీమేశ్వర్, అనంతస్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలతోనే సమాజంలో గుర్తింపు

**మర్కుక్, మార్చి 7 (ప్రభాతవార్త):** సమాజంలో సామాజిక సేవలతోనే గుర్తింపు వస్తుందని రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ సెంట్రల్ అధ్యక్షుడు పండరి అన్నారు. గురువారం మర్కుక్ మండలం ఎర్రవల్లి ప్రాథమిక ఉన్నత పాఠ శాలలో రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ సెంట్రల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బెంచీలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మరియు సమాజంలో తాము రోటరీ క్లబ్ ద్వారా ఎన్నో రకాల సామాజిక సేవలు అందిస్తున్నామని తెలిపారు. జగదేవ్‌పూర్, గజ్వేల్ మండలాల్లో ఇలాంటి సామాజిక కార్యక్రమాలు ఎన్నో చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ సెంట్రల్ అసిస్టెంట్ గవర్నర్ హరిశంకర్, సెక్రటరీ హరికృష్ణ, సీనియర్ సభ్యుడు వివి.రమణ, సభ్యులు మొండి బిక్షపతి, తుమ్మ కృష్ణ, శివ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి, ఉపాధ్యాయులు శ్రీశైలం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగింత

**చేర్యాల, మార్చి 7, ప్రభాతవార్త :** పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సిఈఐఆర్ టెక్నాలజీతో బాధితుడికి చేర్యాల ఎస్సై దామెదర్ గురువారం అందించారు. చేర్యాల పట్టణానికి చెందిన హాజీబాబ రెడ్‌మి మొబైల్ ఫోన్‌ను గత ఏడాది 12నెల 28 తేదీనఫోన్‌ను పోగోట్టుకోగా, ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వెబ్‌సైట్లో ఫోన్‌కు సంబందించిన ఐఎంఈఐ నెంబర్‌ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశాడు. దీంతో ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో సంబంధిత వెబ్‌సైట్లో అతని వివరాలతో కూడిన సమాచారం చేర్యాల పోలీసులకు చేరింది. అతని నుండి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, ఫోగొట్టుకున్న బాధితుడికి పోలీసులు సమాచారం అందించడంతో చేర్యాల పోలీస్ స్టేషన్‌లో ఎస్సై దామోదర్ గురువారం సదరు వ్యక్తికి అందించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఎవరైతే ఫోన్ కోల్పోయిన వారు వెంటనే ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చని తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి తొందరగా పొందుతారని తెలిపారు.

# ధాన్యం బస్తాలు చోరీ చేస్తున్న ముగ్గురి అరెస్టు

### రూ.1.40.00 నగదు ట్రాక్టర్ ట్రాలీ, బొలెరో వాహనం సాధీనం

వివరాలు వెల్లడిస్తున్న సీఐ లతీఫ్

**తొగుట, మార్చి 7, ప్రభాతవార్త :** జల్సాల కోసం కల్లాల వద్ద ధాన్యం బస్తాలను దొంగిలిస్తున్న అ

రికార్డులను తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, మార్చి 7 ప్రభాతవార్త:** విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైనసరే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్‌లోని మార్వాడీగల్లి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. అనంతరం పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు చక్కగా పాఠాలు బోధిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకు న్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలని ఉపాధ్యాయులకు సూచిం చారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చక్కని విద్యను అందించి మంచి ఫలితాలు తేవాలని ఎమ్మెల్యే సూచించా. కార్యక్రమంలో ఎంఈఒ ఉన్నారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

పాపన్నపేటలో శివపార్వతుల కళ్యాణోత్సవం జరుపుకుంటున్న భక్తులు

**పాపన్నపేట, మార్చి 7, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఈశ్వర ఆలయంలో గురువారం శివపార్వతుల కళ్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాలను పురస్కరించుకుని వేద పండితులు విశ్వనాథ్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో నిట్టలాక్షప్ప, గాజుల ప్రభాకర్ దంపతులు కళ్యాణోత్సవం నిర్వహించారు. కళ్యాణోత్సవానికి మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకుని కళ్యాణోత్సవాన్ని తిలకించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు మదిర సుధాకర్ గుప్తా సహకారం లో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు రవీందర్‌రెడ్డి, బి కొండ రాములు, సింగారపు రమేష్, జగవాడ రాజేశ్వర్, దోమకొండ కిషన్‌రెడ్డి, ఎగొండ శ్రీకాంత్, రుక్మయ్య భూమాగౌడ్ పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి!

**జోగిపేట మున్సిఫ్ కోర్టు మెజిస్ట్రేట్ ధనలక్ష్మి**

న్యాయ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ ధనలక్ష్మి

**జోగిపేట, మార్చి 7, ప్రభాతవార్త:** విద్యార్థులు విద్యార్థిదశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జోగిపేట మున్సిఫ్‌కోర్టు మెజిస్ట్రేట్ ధనలక్ష్మి అన్నారు. గురువారం సంగుపేట పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులకు అంతర్జాతీయ ఉమెన్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినుల ఫోక్సో చట్టంపై ప్రత్యేకంగా అవగాహన పెంచుకోవాలని సూచించారు. అంతే కాకుండా చిన్నపిల్లలపై ఏమైనా లైంగిన వేధింపులు గురైనపుడు వెంటనే అప్రమత్తమై అరవటం లేదా తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు తెలిపాలని వివరించాఉ. కార్యక్రమంలో న్యాయవాది నర్సిలు, ప్రిన్సిపాల్ స్పందన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## న్యాల్‌కల్‌లో కాలనీల పరిశీలన

న్యాల్‌కల్‌లో వాడలను పరిశీలిస్తున్న కార్యదర్శి, చైర్మన్

**న్యాల్‌కల్, మార్చి 7, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆయా కాలనీలను గురువారం పంచాయతీకార్యదర్శి రోహిత్ కులకర్ణి, న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ సిద్దిలింగయ్యస్వామి పరిశీలించారు. ఆయా కాలనీల్లో పారిశుధ్యాన్ని పరిశీలించి కాలనీ వాసులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు తడి పొడి చెత్తను వేరు వేరుగా అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలకు సరఫరా అవుతున్న మిషన్‌భగీరథ నీరు, వాటర్‌ట్యాంకులను, చేతిపంపులను పరిశీలించారు. గ్రామస్థులకు తాగునీటి ఎద్దడి రాకుండా తగు చర్యలు తీసుకుంటామని కార్యదర్శి రోహిత్ కులకర్ణిలు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు గొల్ల నర్సింలు, మడపతి బద్రుస్వామి, పెద్దగొల్ల జగన్నాథ్ తదితరులు ఉన్నారు.

## హద్నూర్‌లో ఉపాధ్యాయులైన విద్యార్థులు

స్వయం పరిపాలన జరుపుకుంటున్న విద్యార్థులు

**న్యాల్‌కల్, మార్చి 7, ప్రభాతవార్త:** హద్నూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తమతో చదువుకుంటున్న విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులు చక్కని దుస్తులు ధరించి(ఉపాధ్యాయులుగా) పాఠశాలకు వెళ్లడాన్ని గ్రామస్థులు, కుటుంబ సభ్యులు ఆసక్తిగా తిలకించారు. డిఈఓగా భానుప్రసాద్, ఎంఈఓగా జమాల్, ప్రధానోపాధ్యాయులుగా, అనురామ్,ఉపాధ్యాయులుగా అభిషేక్, పవిత్ర, వరుణ్, మహేశ్వరి, కృపా రాణి బాధ్యతలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ చాటిన ఉపాధ్యాయులైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుకారాం, ఉపాధ్యాయులు మంజుల, లక్ష్మి, జకియా బేగం, లావణ్యలు అభినందించారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**సిర్గాపూర్, మార్చి 7, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కప్పల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు నాగ్దార్ వాస్తవ్యులు, ప్రముఖ న్యాయవాది విశ్వనాథ్‌స్వామి సౌజన్యంతో గురువారం పరీక్ష కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భగా న్యాయవాది విశ్వనాథ్ స్వామికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు పరమేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

**కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్**

**నర్సాపూర్, మార్చి 7 .ప్రభాతవార్త:** బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేకవిదాలను నిరసనగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో గురువారం నర్సాపూర్ పట్టణంలోని స్టేట్ బ్యాంక్ అప్ ఇండియా వద్ద ధర్నా నిర్వహించారు. ఈధర్నాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ పాల్గొని మాట్లాడుతూ ఎలక్టోరల్ బాండ్ విదానం ద్వార అన్నిపార్టీల విరాళాలు10 కోట్లు వస్తే బిజెపి కార్పొరేట్ సంస్థలను భయ భ్రాంతులకు గురి చేసి 30 వేల కోట్ల విరాళాల రూపంలోతీసుకుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఈ విరాళాలపై వ్యతిరేకించి ఎస్‌బిఐ లో విరాళాలను భహిర్గతం చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించినా ఇప్పటి వరకు బహిర్గంత చేయలేదన్నారు.సుప్రీం కోర్టు ఇటీవల బిజెపి ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమని బావించి నిషేదించిదన్నారు.ఈ పథకం కింద సేకరించిన విరాళాలను భహిర్గతం చేయాలని రాజకీయ పార్టీలను కోర్టు ఆదేశించింది. ఎన్నికల విరాళాల పూర్తి సమాచారాన్ని మార్చి 6 లోపు భహిరంగ పర్చాలని ,ఎన్నికల కమీషన్‌కు సమర్పించాలని స్టేట్ బ్యాంక్ అప్ ఇండియా ని ఆదేశించింది. ఎన్నికల్లో నల్లదానికి వ్యతిరేకంగా నిర్ణయాత్మక చర్యగా ఈనిర్ణయం దేశ వ్యాప్తంగా స్వాగతించారని అన్నారు.2017 లో పథకం ప్రవేశ పెట్టినప్పటినుండి రాజకీయ పార్టీలు సమిష్టిగా12 వేల కోట్లకు పైగాఅందుకోగా బిజెపి ఒక్కటే 26, 566,11 కోట్లను అందుకుందన్నారు.

ఇది మొత్తం ఎలక్టోరల్ బాండ్లలో 55శాతం ఉన్నాయన్నారు.బిజెపి అవక తవకలను నల్లధనం మూలాన్ని దాచిపెట్టెందుకు ఎస్‌బిఐ ని ఉపయోగించుకుందని ఆయన విమర్శించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, మాజీ జడ్‌పిటిసీ శ్రీనివాస్‌గుప్త, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేషం,శివ్వంపేట అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఉదయ్‌కుమార్, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ రశీద్, మండల మహిళా అధ్యక్షురాలు వినోద, మండల ఉపాధ్యక్షులు నర్సింలు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్ మన్నె శ్రీనివాస్,ఉపాధ్యక్షులు నర్సిసంహ్మచారి, మండల బిసి సెల్ అధ్యక్షులు అశోక్‌గౌడ్, మల్లేష్‌యాదవ్, శ్రీశైలంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బిఐ ఎదుట ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మినీ స్టేడియంకు స్థలాన్ని పరిశీలన చేస్తున్న అధికారులు

## మినీ స్టేడియంకు 7 ఎకరాల స్థలం అప్పగింత

**నర్సాపూర్, మార్చి 7, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో మినీస్టేడియం నిర్మాణానికి స్థల పరిశీలన జరిగింది. గురువారం జిల్లా క్రీడల,యువజన సంక్షేమ శాఖ కు అప్పగించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక తహశీల్దార్ కమలాద్రి,జిల్లా క్రీడలు, యువజన సంక్షేమ శాఖ అధికారి నాగరాజుకు నర్సాపూర్ లోని 731 సర్వేనెంబర్‌లోగల ప్రభుత్వ స్థలంలో 7 ఎకరాల భూమిని మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ సమక్షంలో అధికారులకు అప్పగించడం జరిగింది. దీంతో ఈ స్థలంలో మిని స్టేడియం, జుమ్ హాల్, ఇండోర్ స్టేడియం వంటివి నిర్మించవచ్చనిఈ మేరకు వీటి నిర్మాణాలకు సన్నాహాలు చేస్తున్నామని పేర్కొంటు ఇప్పటికే వీటి నిర్మాణాలకు నిధులు 2 కోట్ల 80 లక్షలు ఉండగా మరిన్ని నిదుల కోసం కీషి చేస్తున్నట్లు మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తెలిపారు.నర్సాపూర్‌లో మిని స్టేడియం నిర్మాణంతో స్థానిక క్రీడాకారులకు ఎంతో ఉపయోగం కలుగనుందని ఆయన వెల్లడించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ లు కుమ్మరి లక్ష్మినాగేశ్, సరితా ఆంజనేయులుగౌడ్,మున్సిఫల్ ఏఈ కిస్టయ్య, మేనేజర్ పధుసూదన్, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

వర్గల్ ఎంపిడిఓ కార్యాలయంలో మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

**వర్గల్, మార్చి 7 (ప్రభాతవార్త):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం వర్గల్ మండల పరిషత్ కార్యాలయంతో పాటు మండల పరిధిలోని గ్రామపంచాయతీల్లో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఆధ్వర్యంలో ఎంపిపి లతా రమేష్‌గౌడ్‌తో పాటు మహిళా కార్యదర్శులు, అధికారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, పంచాయతీ కార్యదర్శులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ శివాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**నర్సాపూర్, మార్చి 7, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పండగ సందర్భంగా నర్సాపూర్ శ్రీరాజరాజేశ్వరి శివాలయంలో శుక్రవారం రాత్రి ఇషా పౌండేషన్ సద్గురు అధ్వర్యంలో శివాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఇషా పౌండేషన్ సద్గురు నిర్వాహకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్, వాల్దాస్ అరవింద్‌గౌడ్ ఆధ్వర్యంలో భజన, ధ్యానం,వంటి సాంస్కృతిక కార్యక్రమాలను లైవ్ టెలికాస్ట్ స్క్రీన్ ద్వార ప్రదర్శించడం జరుగుతుందని నిర్వాహకుల తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలకు శివదీక్షా స్వాములు,శివభక్తులు అదిక సంఖ్యలో హాజరై ఆ శివుడి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు. కార్యక్రమంలో పూజారి గురుస్వామి వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## నేడే మహాశివరాత్రి...ముస్తాబైన ఏడుపాయల

**పాపన్నపేట, మార్చి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే ప్రసిద్ధి గాంచిన ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయం మహాశివరాత్రి ఉత్సవాలకు అంగరంగ వైభవంగా ముస్తాబయింది. దండకారణ్యంగా ఉన్న ఏడుపాయల మహాశివరాత్రిని పురస్కరించుకుని శుక్రవారం నుంచి జనారణ్యంగా మారనుంది. ఆలయానికి వచ్చే భక్తులకు తగు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఏడుపాయల స్థలం సరపయాగ స్థలంగా భక్తులు కొలుస్తూ ఉంటారు. వనదుర్గ ఆలయంల దేవంలో కాశ్మీరులో ఉండగా ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. రెండవదైన ఆలయం ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం చరిత్ర పుటల్లో నిలిచింది. మూడు రోజుల పాటు ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను తికలించేందుకు ఆయా రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకుంటూ ఉంటారు. జాతర ఉత్సవాలను మంత్రి దామోదర్ రాజనర్సింహా, మెదక్, నర్సాపూర్ ఎమ్మెల్యేలు రోహిత్‌రావు, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల రాజ, మెదక్ జడ్పీ చైర్మన్‌లతో కలిసి అమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించి ఉత్సవాలను ప్రారంభించనున్నారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించేలా ఆలయ కమిటి చైర్మన్ బాలగౌడ్, ఈఓ మోహన్ రెడ్డి, ఆలయ కమిటి సభ్యులు వెంకటేశం, చక్రపాణి, మనోహర్, యాయ్య, బాగారెడ్డి, పెంటయ్య, నాగభూషణం, రఘు సాయిలు తగు ఏర్పాట్లు పూర్తి చేశారు.

**జాతర నిర్వహణకు రూ. 2 కోట్లు మంజూరు...**

ఏడుపాయల జాతర నిర్వాహణకు ప్రభుత్వం 2 రోట్ల రూపాయలను మంజూరు చేసిందని ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి తెలిపారు.జాతరకు ఆయా ప్రాంతాల నుంచి 12 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఇఓ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా తగు ఏర్పాట్లు చేసినట్లు మోహన్‌రెడ్డి వివరించారు.

ఏడుపాయల ఆలయం



## 10 విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ

**జహీరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** మల్చల్మా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను ఆందుకుని పరీక్షలకు సన్నద్ధమవుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లను గురువారం పంపిణి చేశారు. పటాన్‌చెరు ఎంఈఓ పిపి రాథోడ్ సహకారంతో విద్యార్థులకు కిట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్నాన్ శాలి అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తులసీరామ్ రాథోడ్, నాజీమా సుత్తానా, అనిత, సుజాత్ అలీ, ఎన్ శ్రీనివాస్, అబ్దుల్ సమీ, ఎ శ్రీనివాస్, అబ్దుల్ జలీల్, సతీష్, మోహన్, నర్సింహారెడ్డి, లలిత, పద్మమ్మ, విద్యారుథలు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా చెక్కు అందజేత

**చిన్నశంకరంపేట, మార్చి 7,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు బీమా చేయించి ధీమాగా ఉండొచ్చని మెదక్ సౌత్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ కులకర్ణి సందీప్ అన్నారు. గురువారం చిన్నశంకరంపేటలో తపాలశాఖ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. భాగీర్తిపల్లి గ్రామానికి చెందిన రెడ్డి సిద్ధిరాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతను గతంలో తపాల శాఖలో బీమా చేయించాడని, ఆయన భార్య సురేఖకు రూ.10లక్షల బీమా చెక్కును అందించారు. కేంద్ర రంగ సంస్థ అయిన తపాల శాఖలో తక్కువ డబ్బులకు భీమా సదుపాయం అందుబాటులో ఉందని, ప్రతి ఒక్కరు భీమా చేయించుకొని వారి కుటుంబాలకు అండగా ఉండాలన్నారు. రోజుకు రెండు రుపాయలు చెల్లిస్తు రూ.15లక్షలు ప్రయాద భీమా పొందవచ్చని, మీరు మరణించిన మీ కుటుంబానికి అండగా ఉంటారన్నారు. కార్యక్రమంలో మెదక్ బ్రాంచ్ మేనేజర్ హర్షవర్ధన్, పోస్టుమాస్టర్ వెంకటరమణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ సమావేశాన్ని విజయవంతం చేయండి

**చిన్నశంకరంపేట, మార్చి 7,ప్రభాతవార్త:** ఈ నెల 11వ తేదిన మెదక్‌లో జరిగే ఎమ్మార్పిఎస్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు చెట్లపల్లి యాదగిరి మాదిగ పిలుపునిచ్చారు. గురువారం నాడు చిన్నశంకరంపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మెదక్ జిల్లా కేంద్రంలో టీఎన్జీవో భవన్‌లో జరిగే ఎస్సీ వర్గీకరణపై పార్లమెంట్ నియోజకవర్గ సమావేశానికి ఎమార్పిఎస్ వ్యవస్థాపకులు మందక్రిష్ణ మాదిగ వస్తున్నారని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దప్పుస్వామి, లక్ష్మణ్,స్వామి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీలు**

**పటాన్‌చెరు, మార్చి 7,ప్రభాతవార్త:** జిన్నారం మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీపీ రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని మహిళల ఉద్యోగులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటిల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు ఎంపీపీ రవీందర్ గౌడ్ బహుమతులను ప్రధానం చేశారు. మహిళా దినోత్సవ విశిష్టతను చాటుతూ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ రెడ్డి, సూపరిండెంట్ రాములు, ఎంపీటీసీలు జానాబాయి, లావణ్య, నరేష్ పంచాయతీ రాజ్ ఐకెపి మహిళా ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## సైన్స్‌తోనే సమాజ పురోగతి : నీలం మధు

**పటాన్‌చెరు, మార్చి 7, ప్రభాతవార్త:** సైన్స్‌తోనే సమాజ పురోగతి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లోని శ్రీ వైష్ణవి హై స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్‌ను కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథులుగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీలకు అనుగుణంఆ సైన్స్‌తోనే సమాజం పురోగతి సాధిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం, బురిగారి అంజిరెడ్డి, సొసైటి డైరెక్టర్ పెంటయ్య, రవి, రాఘవేంద్ర, మణికంత, రాజు, తన్వీర్, రహిమ్, అంతయ్య, నవీన్, విద్యార్థులు,తల్లితండ్రులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**చిన్నశంకరంపేట,మార్చి 7,ప్రభాతవార్త:** రోడ్డుప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన మండలపరిధి అంబాజీపేట శివారులో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ నారాయణగౌడ్ కథనం ప్రకారం... గజగట్లపల్లి గ్రామానికి చెందిన బండారు లక్ష్మీ(50), కామారెడ్డి జిల్లా బిక్‌నూర్ మండలం పెద్ద మల్లారెడ్డికి చెందిన కాశయ్యతో 30 సంవత్సరాల క్రితం వివాహం జరుగగా, గత కొన్ని సంవత్సరాలుగా మతి స్థిమితం లేక ఇంటి నుండి వెళ్లిపోయింది. పలుమార్లు ఆసుపత్రిలో చూపించిన జబ్బు నయం కాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంటినుండి వెళ్లిపోయిన ఆమె చిన్నశంకరంపేట, మెదక్,చేగుంటలో బిక్షాటనచేస్తూ ఉండేది. గురువారం ఉదయం వేకువజామున అబాజీపేట శివారులో మెదక్-చేగుంట ప్రధాన రహదారిపై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి తలపై నుండి వెళ్లడంతో తల భాగం పూర్తిగా చిధ్రం అయి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి భర్త కాశయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అంకితభావంతో పనిచేసినవారికి ఫలితం ఉంటుంది

**పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ**

**కొండపాక, మార్చి 7, ప్రభాతవార్త :** పని పట్ల అంకితభావంతో విధులు నిర్వహించే ప్రతిఒక్కరికి రివార్డులు, అవార్డులు అందించడం జరుగుతుందని సిపి డాక్టర్ అనురాధ తెలిపారు. గురువారం పోలీస్‌కమిషనర్ కార్యాలయంలో తక్కువ సమయంలో 12 దొంగతనాల కేసులను చేధించినందుకు తొగుట సిఐ లతిఫ్‌ను, కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్‌ను, హెడ్‌కానిస్టేబుళ్లు రమేష్, రాజు, కర్ణాకర్, రాజేష్, రాజు, ఐటి కోర్ ఎస్సై నరేందర్‌రెడ్డి, కానిస్టేబుళ్లు శ్రీకాంత్, రమేష్‌లను అమె అభినందించి నగదు రివార్డును అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మంచిగా పనిచేయాలని సూచించారు.

పోలీసులకు రివార్డులను అందిస్తున్న పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ

మాట్లాడుతున్న వాయిస్ ఆఫ్ భారత్ వ్యవస్థాపకురాలు వరలక్ష్మి

## ఘనంగా మహిళా సదస్సు

**రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 7, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టీఆర్‌టీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం రామాయంపేటలోని ఎర్రం విఠల్ ఫంక్షన్‌హాల్‌లో మహిళా సదస్సును ఘనంగా నిర్వహించారు. 200 మంది మహిళలు పాల్గొన్న ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా వాయిస్ ఆఫ్ భారత్ వ్యవస్థాపకురాలు వరలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ మహిళల రక్షణ విషయంలో సమాజంలో చాలా మార్పులు అవసరం ఉందన్నారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని మహిళలను అసభ్యకరంగా చిత్రీకరించడం దారుణం అన్నారు వారి భద్రత పట్ల ప్రభుత్వాలు ఇంకా కట్టుదిట్టమైన చట్టాలను రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందన్నారు. టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ మాట్లాడుతూ స్త్రీలపై గౌరవం పెంచే విధంగా వేదాలు, పురాణాలు చెబుతున్నప్పటికీ సమాజం ఆలోచనలు ఆదిశగా ఉండకపోవడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మెంగర్తి ప్రణీత్ కుమార్, ప్రధాన కార్యదర్శి బి.ఐలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐరేని రవీందర్‌గౌడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జి.ప్రభాకర్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి డి. మోహన్, జిల్లా నాయకులు నర్సింహారావు, రషీద్, విద్యాసాగర్, రమేష్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నవీన్ రత్నాకర్, విఠల్, శేఖర్, విభోభా తదితరులు పాల్గొన్నారు.

## మంజీరా విద్యాలయంలో మహిళా దినోత్సవం

మహిళా ఉపాధ్యాయినిలను సన్మానం చేసిన దృశ్యం

**రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 7, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని మంజీరా విద్యాలయంలో మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి మహిళా ప్రాముఖ్యతను విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయినులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సురేష్, వాసవి, మీనా, మౌనికలు పాల్గొని మాట్లాడుతూ స్త్రీ గొప్పతనాన్ని వివరించారు.

## ఏపిఓ వర్తింప చేయాలి

మాట్లాడుతున్న 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులు

**సంగారెడ్డి టౌన్, మార్చి 7, ప్రభాతవార్త:** 2004 సెప్టెంబరుకు ముందు నోటిఫికేషన్ల ద్వార నియామకమై ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని డిఎస్‌సి 2003 ఉపాధ్యాయులు ఎం సోమశేఖర్, దుర్గం నర్సింలు, ప్రతాప్‌సింగ్, విఠల్ డిమాండ్ చేశారు. గురువారం ఉపాధ్యాయులు విలేఖరులతో మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు గత ప్రభుత్వ పెద్దలకు పలు మార్లు విన్నవించినా సమస్యను పరిష్కరించలేదని విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యను పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## 11న అష్టోత్త సహస